ఢిల్లీకి గులాంగిరి కోసం సీఎం పాకులాట

- అందుకే రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు
- తెలంగాణ తల్లిని అవమానించిన రేవంత్‌రెడ్డి
- కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం
- పలుచోట్ల పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు

పరకాల పట్టణంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హసన్‌పర్తి: జయగిరిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ, సెప్టెంబర్ 17: ఢిల్లీకి గులాంగిరి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాకులాడుతు న్నాడని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి విమర్శించారు. అందుకే సచివాలయం, తెలంగాణ అమరజ్యోతి మధ్యలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో పాలభిషేకాలు చేశారు. పూల మాలలు వేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సచివాలయం, తెలంగాణ అమరజ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ తల్లిని అవ మానించడమేనని అన్నారు. ఉద్యమనేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతాన్ని తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారని తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలు, ఉద్యమ కారులపై తుపాకీ గురిపెట్టిన తెలంగాణ ద్రోహి రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, మేధావులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. వెంటనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తెలంగాణలో ఎక్కడ ఏర్పాటు చేసినా అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసం చేసే ఎత్తుగడలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా ఏర్పాటు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, నాయకులు నయీముద్దీన్, జానకిరాములు, రవీందర్ రావు, పరశురాములు, పోలెపల్లి రామ్మూర్తి, రఘు, విద్యార్థి నాయకులు రాకేశ్ యాదవ్ పాల్గొన్నారు.

పరకాల బస్టాండ్ సెంటర్‌లో..

పరకాల: బీఆర్ఎస్ ఆధ్వర్యం లో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని అవమానపరిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల బుద్ధి వెల్లడైందన్నారు. తెలంగాణ తల్లి, ప్రజల కంటే సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పెద్దలపైనే ఎక్కువగా ప్రేమ ఉందన్నారు. అందుకే తరుచూ ఢిల్లీకి వెళ్లి పెద్దలను ప్రసన్నం చేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ శనిగరపు రజిని, బీఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, చందుపట్ల సాయితిరుపతిరెడ్డి, పంచగిరి శ్రీనివాస్, గందె వెంకటేశ్వర్లు, దుంపేటి నాగరాజు, కుమార్, దుప్పటి సుజయ్ రానా, బండి రమేశ్, గంట కళావతి పాల్గొన్నారు.

జయగిరి, చింతగట్టులో..

హసన్‌పర్తి: మండలంలోని జయగిరి, సీతంపేట 65వ డివిజన్ చింతగట్టులో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్ మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అహంకారంతో సీఎం రేవంత్‌రెడ్డి చేసే పనులు తెలంగాణ సమాజానికి కలంకం తెచ్చేలా ఉన్నాయని మండిపడ్డారు. కార్పొరేటర్ దివ్యారాణీ రాజునాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, చంద్రమోహన్, రాజు, 65వ డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, మండలయూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, తిరుపతి, వనరాజు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో గురుకుల అధ్యాపకుల నిరసన

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: గురుకుల పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురుకుల విద్యా జేఏసీ ఆధ్వర్యంలో అధ్యాపకులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలల సాధికారత సంఘం (టీఆర్డీఈసీఏ) రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ టి.సాంబలక్ష్మి మాట్లాడారు. గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఉదయం 8.45 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు ఉన్న సమయాన్ని ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మార్చాలని కోరారు. గురుకుల డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు యూజీసీ స్కేల్స్ వర్తింపచేయాలని, బోధనేతర పనులు, నైట్‌స్టేల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు.

కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్ష ఫీజు నోటిఫికేషన్

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 17: కాకతీయ విశ్వవిద్యాలయ వివిధ అన్ని ఫ్యాకల్టీల్లో మొదటి లిస్ట్‌లో ప్రవేశాలు పొందిన పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులు 'ప్రీ పీహెచ్‌డీ' పరీక్ష ఫీజు నోటిఫికేషన్‌ను విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ఎల్ సౌజన్య సంయుక్తంగా విడుదల చేశారు. అక్టోబర్ 1న అపరాధ రుసుము లేకుండా రూ.930, అపరాధ రుసుము రూ.250తో అక్టోబర్ 15 వరకు సంబంధిత ప్రిన్సిపాల్ ద్వారా ధ్రువపత్రాలు, జాయినింగ్ రిపోర్ట్‌తో కలిపి చెల్లించాలని, మరిన్ని వివరాలు వెబ్‌సైట్ చూడాలని సూచించారు.

శరన్నవరాత్రులకు సీఎంకు ఆహ్వానం

హనుమకొండ, సెప్టెంబర్ 17: హనుమకొండ పద్మాక్షి కాలనీలోని శ్రీహనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవాలయ వేద పండితుడు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో కలిసి పద్మాక్షి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి, శరన్నవరాత్రుల ఆహ్వాన కరపత్రాన్ని సీఎంకు అందజేశారు.

పరకాల పీఏసీఎస్ చైర్మన్‌గా రాజేందర్‌రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 17: పరకాల పీఏసీఎస్ చైర్మన్‌గా చందుపట్ల రాజేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. గత చైర్మన్ గుండెబోయిన నాగయ్య అవినీతి ఆరోపణలో డిస్ క్వాలిఫై కాగా వైస్ చైర్మన్‌గా ఉన్న రాజేందర్ రెడ్డికి చైర్మన్ బాధ్యతలు అప్పగిస్తూ డీసీవో నీరజ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నూతన చైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్, సెప్టెంబర్ 17: మండలంలోని ఉప్పల్‌లో వృద్ధురాలు పంజాల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి ఆర్థికసాయం చేశారు. రూ.5వేలు ఇవ్వగా నాయకులు ఎర్రబెల్లి దేవేందర్‌రావు, మొండెద్దుల రాజమౌళి, బండారి సుధాకర్, జక్కుల సదయ్య, తుర్పాటి పైడి, ఎర్రబెల్లి శ్రీధర్‌రావు, ప్రభాకర్‌గౌడ్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.

సీసీఐ సీనియర్ సెక్రటరీగా దామోదర్

నయింనగర్, సెప్టెంబర్ 17: కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) జాతీయ సీనియర్ సెక్రటరీ, ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ నియామకమయ్యారు. ఈమేరకు సీసీఐ అధ్యక్షుడు అనంతశర్మ, కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ ప్రిన్సిపల్ సెక్రటరీ దేవేందర్ తివారీ వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్‌లో విద్యుత్ అంతరాయం

హనుమకొండ: హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమీక్షా సమావేశం ప్రారంభం కాక ముందు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సమీక్షకు హాజరు కావాల్సిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్లు రాకపోవడంతో ప్రారంభం కాలేదు. వెంటనే అప్రమత్తమైన అధికారులు జనరేటర్ వేయించారు. గతంలోనూ మంత్రులు సమావేశాలు నిర్వహించినప్పుడు కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడిందని పలువురు అనుకోవడం వినిపించింది.

నిమజ్జనంలో బల్దియా నిర్లక్ష్యం

- ఉదయం 11 గంటలకే క్రేన్‌లు ప్యాకప్
- విగ్రహాలు ఉన్నా పట్టించుకోని క్రేన్ ఆపరేటర్లు
- పత్తాలేని బల్దియా అధికారులు
- సొంత ఖర్చులతో క్రేన్ తెప్పించుకున్న భక్తమండళ్లు

గ్రేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్ కాంటాను తొలగిస్తున్న ఆపరేటర్

ట్రాక్టర్‌లో నుంచే గణేశుడి విగ్రహాన్ని సిద్ధేశ్వర గుండంలో వేస్తున్న భక్తులు

వరంగల్, సెప్టెంబర్ 17 : గణనాథుల విగ్రహాల నిమజ్జనంలో బల్దియా అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. తొమ్మిది రోజుల పాటు గణనాథులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అదే శ్రద్ధతో నిమజ్జనం పూర్తి చేయాలన్న భక్తులకు నిరాశ ఎదురైంది. నగరంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకులన్నింటినీ నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గొప్పలు చెప్పిన గ్రేటర్ అధికారుల మాటలు నీటి మూటలయ్యాయి. చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు నిమజ్జనం చేసేందుకు విగ్రహాలు లైన్‌లో ఉన్నప్పటికీ క్రేన్‌ఆపరేటర్లు ప్యాకప్ చేశారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్ ఆపరేటర్లు నిరాకరించారు. దీంతో నిమజ్జనం చేసేందుకు విగ్రహాలతో తరలివచ్చిన భక్తులు ఇబ్బందులు పడ్డారు. విస్తృత ఏర్పాట్లు చేశామని చెప్పిన బల్దియా అధికారులు ఒక్కరు అక్కడ కనిపించలేదు. దీంతో భక్త మండళ్ల నిర్వాహకులు సొంత ఖర్చులతో క్రేన్ తెప్పించుకుని విగ్రహాలను నిమజ్జనం చేసుకున్నారు. గణేశ్ నిమజ్జనంపై బల్దియా అధికారుల నిర్లక్ష్యంపై భక్తజనం మండిపడ్డారు.

పత్తాలేని బల్దియా అధికారులు

నిమజ్జన చెరువుల వద్ద బల్దియా అధికారులు పత్తాలేకుండా పోయారు. మంగళవారం ఉదయం నుంచి ఏ ఒక్క అధికారి కూడా కనిపించలేదు. నిమజ్జనం ముగిసే వరకు చెరువుల వద్ద ఉండి పర్యవేక్షించాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే డీఈ స్థాయి అధికారులకు డ్యూటీ వేసినప్పటికీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి కనిపించలేదు. నిమజ్జనం ప్రక్రియను గాలికి వదిలేశారు. పోలీసులు, ప్రజారోగ్య విభాగం కార్మికులు మినహా బల్దియా అధికారులు ఎవరూ లేకుండా పోయారు.

క్రేన్ ఆపరేటర్ల ఓవరాక్షన్

చిన్నవడ్డేపల్లి వద్ద క్రేన్ ఆపరేటర్లు ఓవరాక్షన్ చేశారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో పదుల సంఖ్యలో వచ్చిన పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్ ఆపరేటర్లు ససేమిరా అన్నారు. క్రేన్‌లకు బిగించిన కాంటాలను తొలగించి వెళ్లిపోయారు. దీంతో క్రేన్ ఆపరేటర్లతో భక్తులు వాగ్వాదానికి దిగారు. కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్లను ఉదయం 11గంటలకే తొలగించారు. పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చిన పదుల సంఖ్యలో విగ్రహాలు గంటల తరబడి వేచి ఉన్నాయి. ఆపరేటర్లు మాత్రం నిమజ్జనం చేయకుండా వెళ్లి పోయారు.

సొంత ఖర్చులతో..

బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్లను తొలగించడంతో నిమజ్జనానికి వచ్చిన మండపాల నిర్వాహకులు సొంత ఖర్చులతో క్రేన్‌ను తెప్పించారు. గంటల పాటు వేచి ఉండి విగ్రహాలను నిమజ్జనం చేసుకున్నారు. గ్రేటర్ అధికారులు ఎవరూ లేకపోవడంతో బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్ ఆపరేటర్లు వెళ్లి పోవడంతో గణనాథులతో వచ్చిన నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

సిద్ధేశ్వర గుండం వద్ద..

హనుమకొండ: వినాయ నిమజ్జనం సందర్భంగా హనుమకొండ పద్మాక్షికాలనీలోని సిద్ధేశ్వర గుండం వద్ద విధులు నిర్వహించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి. సోమవారం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు అధికారులు, సిబ్బంది మంగళవారం ఉదయం అందుబాటులో లేరు. వినాయకులను ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చిన వారే నేరుగా గుండంలో వేయడం కనిపించింది.

బైక్ పైనుంచి పడబోతుండగా..

మహిళా ఉద్యోగిని కాపాడిన పోలీసులు

హనుమకొండ: బైక్ పైనుంచి పడబోతున్న ఓ మహిళా ఉద్యోగిని పోలీసులు కాపాడి శభాష్ అనిపించుకున్నారు. వరంగల్ డీసీసీ బ్యాంకు ఉద్యోగి మౌనిక, భర్త ఫణిధర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై వరంగల్ నుంచి బ్యాంకుకు వస్తుండగా వెనుక కూర్చున్న ఆమె హనుమకొండ అదాలత్ అమరవీరుల జంక్షన్ వద్ద అస్వస్థతకు గురై ఒక్కసారి స్పృహ కోల్పోయింది. కింద పడే పరిస్థితుల్లో అక్కడే విధుల్లో ఉన్న కాజీపేట ట్రాఫిక్ పోలీస్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది గమనించి కాపాడారు. దీంతో ఆమె భర్త కృతజ్ఞతలు తెలిపారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రం

నయింనగర్, సెప్టెంబర్ 17: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. హనుమకొండలోని గిరిజన భవన్‌లో జిల్లా కార్యదర్శి చక్రపాణి అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలని, దున్నే వాడికే భూమి ఇవ్వాలని, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలని, వెట్టి చాకిరి రద్దు కావాలని, మాతృభాషలోనే విద్యా బోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచారని, 3వేల గ్రామాల్లో ప్రజారాజ్యం ఏర్పడిందని, భూమి శిస్తులు రద్దయ్యాయని వివరించారు. ఈ విజయాలు ఘనత ఎర్రజెండా నాయకత్వాన సాధించినట్లు తెలిపారు. నాయకులు వాసుదేవ రెడ్డి, చుక్కయ్య, రమేశ్, వెంకట్, తిరుపతి, రాములు, లింగయ్య, ఉప్పలయ్య, వీరన్న పాల్గొన్నారు.

పంచలింగాల శివాలయానికి విరాళం

శివాలయానికి విరాళం అందజేస్తున్న వివేకానందరెడ్డి

ఆత్మకూరు, సెప్టెంబర్ 17: దేశంలో అరుదైన పంచలింగాల శివాలయ పునర్నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వివేకానందరెడ్డి రూ.5లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. పంచలింగాల శివాలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిని కలిశారు. నవంబర్ 6, 7, 8తేదీల్లో పంచలింగాల శివాలయం ప్రారంభోత్సవానికి మూడు రోజులపాటు మహా అన్నదానానికి రూ.5లక్షల చెక్కును ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయకమిటీకి కుడా చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి సమక్షంలో అందజేశారు.

సిద్దిపేట రహదారిని ఎన్‌హెచ్‌కు కలపాలి

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 17: సిద్దిపేట నుంచి ఎల్కతుర్తి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారిని ఎన్‌హెచ్-563కి అనుసంధానం చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, నేషనల్ హైవేస్ రీజినల్ అధికారి కృష్ణకు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. వారు ఎల్కతుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ నుంచి ఎల్కతుర్తి వరకు నేషనల్ హైవేను గతంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్, వొడితెల సతీశ్‌కుమార్ మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇప్పుడు ఈ రహదారిని ఎల్కతుర్తి మీదుగా ఎస్ఆర్ కళాశాల వరకు ఎన్‌హెచ్-563 వరకు విస్తరిస్తే ఎల్కతుర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, మునిగడప శేషగిరి, కడారి రాజు, గుండా ప్రతాప్‌రెడ్డి, తంగెడ మహేందర్, సాతూరి చంద్రమౌళి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

దామెర, సెప్టెంబర్ 17: మండలంలోని పులుకుర్తిలో గోవిందు ఉప్పలమ్మ, దామెరలో మాదారపు భిక్షపతి పార్థివదేహాలపై మంగళవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, మాజీ ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, మాజీ ఉప సర్పంచ్ పెంచాల రాజు, బీఆర్ఎస్ నాయకులు వేల్పుల ప్రసాద్, దామెరుప్పుల శంకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ధర్మసాగర్, సెప్టెంబర్ 17: మండలంలోని జానకిపురంలో పోట్ల లక్ష్మి (75), వేలేరు మండలం సోడషపల్లికి చెందిన మేరుగు రమణారెడ్డి(76) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా మృతదేహాలపై మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ జడ్పీటీసీలు చాడ సరిత, కీర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, రమేశ్, సత్యనారాయణ ఉన్నారు.

ఐదుగురికి సమాజ సేవ శిక్ష

కాజీపేట, సెప్టెంబర్ 17 : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడి ఐదుగురికి న్యాయమూర్తి సమాజ సేవ శిక్ష విధించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి ఉన్న మేకల సుమన్, భూక్యా రాజు, ఫరూక్, కొత్తపల్లి యాదగిరి, పెరుకాల జనార్దన్ పట్టుబడ్డారు. వారిని కోర్టు కానిస్టేబుల్ కుమార్ రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి కె.విద్యాసాగర్‌రావు ఎదుట హాజరు పరిచారు. వారు రెండు రోజుల సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
I, the undersigned KORE SUBASH (New Name) Previously called KORE SUBHASH (Old Name) R/o H.No. 18-9-94/1, Kareemabad, Warangal Dist.-506002. T.S. India Solemnly Declare.

WANTED

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా జాతీయ జెండా రెపరెపలు
- జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి మంత్రి కొండా సురేఖ
- హనుమకొండ కలెక్టరేట్‌లో వేడుకలు

అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మేయర్ గుండు సుధారాణి

నమస్తే, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. హనుమకొండ అదాలత్ జంక్షన్ వద్ద మేయర్ గుండు సుధారాణి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాతో కలిసి పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. హనుమకొండ కలెక్టరేట్‌కు చేరుకొని జాతీయజెండాను ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అనంతరం మంత్రి స్వచ్ఛతా హీ సేవా (ఓడీఎఫ్)పై సంతకం చేశారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ ఆఫీస్, క్యాంపు ఆఫీస్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయశ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు. సుంచు చంద్రయ్య, రావుల సదానందం, రహీమున్నీసా బేగం, సుగుణాకర్‌రెడ్డి, సిరిల్ లారెన్స్, తాళ్లపల్లి సుధాకర్, మొహమ్మద్ జాఫర్, సత్తు రమేశ్, బి.శ్రీధర్‌యాదవ్, షేక్ అజ్గర్ పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొన్నారు. కాగా, బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు గుండు చందన, అరుణ, అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి కోలా రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు. కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. కుడా కార్యదర్శి మురళీధర్‌రావు, పాల్గొన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవీ జాతీయ జెండాను ఎగురవేశారు. వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పరిపాలన భవనం ప్రాంగణంలో రిజిస్ట్రార్ పెరటి మల్లారెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్‌కిషోర్‌ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, మధుసూదన్, డేవిడ్‌రాజు పాల్గొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్‌లో విజిలెన్స్ విభాగం నేతృత్వంలో ఇన్‌చార్జి డైరెక్టర్ హెచ్ఆర్డీ బీ అశోక్‌కుమార్ గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. హనుమకొండ రెడ్‌క్రాస్‌లో సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్‌చందర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. హనుమకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఈవో వజీర్ సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల : జాతీయ జెండాను ఆవవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


జెండాకు వందనం చేస్తున్న మార్నేని రవీందర్‌రావు